# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 07.08.2025 | 24 క్యారెట్లు 10,233.00 | కిలో వెండి 1,26,000 | 32 °C | సంపుటి:3 | సంచిక:220

www.vishalabharati.com



## కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో దొంగ దీక్షలు: కవిత



- రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం
- సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి ఉట్టి ధర్నాలు చేయడం కాదు
- తాము సామాజిక తెలంగాణ కోసం పోరాడుతున్నట్లు ప్రకటించారు
- జయశంకర్ మార్గంలో నడుస్తామని కవిత తెలిపారు
- జయశంకర్ ఆలోచనా విధానంతో తెలంగాణ జాగృతి ముందుకు
- కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో నిజమైన దీక్షలు చేయాలి
- బీసీల కోసం జాగృతి కార్యాచరణ సిద్ధం చేస్తుంది

2 లో

## బీజేపీ నెక్స్ట్ టార్గెట్ రేవంత్..?



### బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా

- ధర్నా చేపట్టి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన రేవంత్ సర్కార్
- గతంలో సీఎంలుగా ఉన్న అనేకమంది కేంద్రం పై పోరాటం
- మోడీ %-% షాలతో తాడో పేడో అన్నట్టుగా చేసిన రాజకీయం
- చివరికి వారి పార్టీని అధికారానికి దూరం చేసింది
- బీజేపీ భాషలో చెప్పాలంటే మొదటి బీజేపీ బాధిత సీఎం
- భవిష్యత్ కాలంలో రేవంత్ రెడ్డి కూడా బాబు, కేసీఆర్ మాదిరిగా
- ప్రతిపక్షానికి పరిమితం చేసుకోవడంతో పాటు కేసులు నెత్తినేస్తారు

2 లో



బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. ఈ సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ ప్రధాని నరేంద్ర మోడీ టార్గెట్ గా విమర్శలు ఎక్కుపెట్టారు. అయితే గతంలో ఇదే మాదిరి రాష్ట్ర ముఖ్యమంత్రులుగా ఉన్న అనేకమంది నేతలు కేంద్రం పై పోరాటం, ఢిల్లీ తో యుద్ధం, బీజేపీ తో సమరం, మోడీ -షాలతో తాడో పేడో అన్నట్టుగా చేసిన రాజకీయం చివరికి వారి పార్టీని అధికారానికి దూరం చేసింది అలాగే వారిని ప్రజలలో పలచన చేసింది. ఇందుకు మొదటిగా చెప్పుకోవాల్సింది, బీజేపీ భాషలో చెప్పాలంటే మొదటి బీజేపీ బాధిత ముఖ్యమంత్రి.. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు. 2014 ఎన్నికలలో టీడీపీ తో కలిసి అధికారాన్ని అందుకున్న బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వంలోనూ భాగమయ్యింది. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

## రేవంత్ వెనుక ఆంధ్రోళ్లు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



- సీఎం రేవంత్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు
- సీఎం వెనుక 20 మంది ఆంధ్రా పెట్టుబడిదారులు ఉన్నారన్నారు
- రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని ఆయన సంచలన ఆరోపణలు
- త్వరలోనే వారి బండారం బయటపెడతానని హెచ్చరించారు
- సీమాంధ్ర కాంట్రాక్టర్లు తెలంగాణను దోచుకుంటున్నారు
- నా మంత్రి పదవి విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియదు
- రేవంత్ తన భాష, హావభావాలు మార్చుకోవాలన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. సీఎం వెనుక 20 మంది ఆంధ్రా పెట్టుబడిదారులు ఉన్నారని, వారంతా తెలంగాణ సంపదను దోచుకుంటున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. త్వరలోనే వారి బండారం బయటపెడతానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. రేవంత్ రెడ్డి మాటతీరు, పనితీరుపై రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు."సీఎం రేవంత్ రెడ్డి తన భాష మార్చుకోవాలి.. ప్రతిపక్షాలను తిట్టడం

మిగతా 2 లో

## బీసీల కోసం గర్జించిన సీఎం రేవంత్



బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ పెంచే బిల్లును వెంటనే ఆమోదించాలి

- రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా
- బిల్లుకు ఆమోదం తెలపాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరడానికి అనుమతి
- బిసి రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధించి తీరుతాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో బీసీ లకు 42 శాతానికి రిజర్వేషన్ పెంచే బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు కొత్త ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా చేపట్టారు. ఈ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరడానికి వారు అనుమతి కోరుతున్నారు.

**మోదీపై ధ్వజమెత్తిన రేవంత్ రెడ్డి..**
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్టీ ఎంపీలు, ఆ పార్టీ జాతీయ నాయకులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ, బిజెపి నేతలు బిసి రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**గల్లీలో ఉండలేక ఢిల్లీలో తేల్చుకుందామని చలో ఢిల్లీ**
తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపు మంట ఎందుకని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గల్లీలో ఉండలేక ఢిల్లీలో తేల్చుకుందామని చలో ఢిల్లీ చేపట్టామని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధించి తీరుతామని చెప్పారు. ఢిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయని, ఇప్పటికైనా మోదీ బీసీ రిజర్వేషన్ల బిల్లు విషయంలో అడ్డుకోకుండా ఉంటే మంచిదని హితవు పలికారు.

**మీకా అధికారం ఎవరిచ్చారు?**
ఇక బీసీ రిజర్వేషన్ల కోసం నాలుగు

మిగతా 2 లో

## భర్త చెవుల్లో గడ్డిమందు పోసి చంపేసిన భార్య

- భర్త కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది
- మళ్లీ తానే డెడ్ బాడీ దొరికిందని సమాచారం ఇచ్చింది
- పోలీసులు ఆమె కాల్ డేటా, ఫోన్ లొకేషన్ బయటకు తీశారు
- ఆమె లవర్ తో కలిసి భర్తను హత్య చేసినట్టు గుర్తించారు
- రమాదేవి భర్త గ్రంథాలయంలో స్వీపర్ గా పని చేస్తుంటాడు
- ఆమె రమాదేవి సర్వపిండి అమ్ముతూ ఉంటుంది
- కర్రె రాజయ్య అనే వ్యక్తి వివాహేతర బంధం ఏర్పడింది



## హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌పై కన్నేసిన డొనాల్డ్ ట్రంప్



- ట్రంప్ ఆర్గనైజేషన్ భారత్‌ను అతిపెద్ద మార్కెట్‌గా పరిగణిస్తోంది
- పలు ప్రముఖ నిర్మాణ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది
- ముంబై, పూణే, కోల్‌కతా, గురుగ్రామ్‌లలో ప్రాజెక్టుల్లో పెట్టుబడులు
- గత ఆర్థిక సంవత్సరంలో 175 కోట్ల రూపాయలను ఆర్జించింది
- హైదరాబాద్, ముంబై, నోయిడా, బెంగళూరులో ఆరు కొత్త ప్రాజెక్టులు
- ఎనిమిది మిలియన్ చదరపు అడుగుల రియల్ ఎస్టేట్ అభివృద్ధి
- మొత్తం 11 మిలియన్ చదరపు అడుగుల నిర్మాణాలు

2 లో

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబానికి చెందిన ట్రంప్ ఆర్గనైజేషన్ గత దశాబ్ద కాలంగా భారత్ ను అతిపెద్ద మార్కెట్‌గా పరిగణిస్తోంది. ట్రంప్ ఆర్గనైజేషన్ పలు ప్రముఖ నిర్మాణ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ముంబై, పూణే, కోల్‌కతా, గురుగ్రామ్‌లలో ఏడు ప్రాజెక్టుల ద్వారా కనీసం గత ఆర్థిక సంవత్సరంలో 175 కోట్ల రూపాయలను ఆర్జించింది. ఈ వ్యాపార కార్యకలాపాలను మరింత విస్తరించుకుంటోంది ట్రంప్ ఆర్గనైజేషన్. 2024 నవంబర్ 5న ట్రంప్ 47వ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన వెంటనే- తన భారత వ్యాపార భాగస్వామి ట్రైబెకా డెవలపర్‌తో కలిసి గురుగ్రామ్, పూణే, హైదరాబాద్, ముంబై, నోయిడా, బెంగళూరులో ఆరు కొత్త ప్రాజెక్టులను ప్రకటించింది.. ట్రంప్ ఆర్గనైజేషన్.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
07.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఘనంగా జయశంకర్ జయంతి



**తిరుమలగిరి, విశాలభారతి:**
తిరుమలగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నాడు తెలంగాణ జాతిపిత జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి మండల తహసిల్దార్ హరిప్రసాద్,నాయబ్ తాసిల్దార్ ఎస్ కే జాన్ మమ్మద్ తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రేవంత్ వెనుక ఆంధ్రోళ్లు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మానేసి.. ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలి.. సీమాంధ్ర కాంట్రాక్టర్లు తెలంగాణను దోచుకుంటున్నారు.. నాకు మంత్రి పదవి విషయంలో హైకమాండ్ ప్రామిస్ చేసింది.. నా మంత్రి పదవి విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియదు.. అందరూ కలిస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది." అని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. "సీఎం రేవంత్ తన భాష, హావభావాలు మార్చుకోవాలి. ఆయన గంటల తరబడి మాట్లాడకుండా, ఆ శ్రద్ధను పని మీద చూపించాలి. ఆవేశం పనిచేయదు, కూల్ మైండ్‌తో పనిచేయాలి" అని సూచించారు. ముఖ్యమంత్రి పదవి గురించి మాట్లాడుతూ, "ఇంకో మూడున్నర ఏళ్లు ఆయనే సీఎం. ఆ తర్వాత ఎవరు అనేది అధిష్టానం మరియు ప్రజలు నిర్ణయిస్తారు" అని పేర్కొన్నారు.

మంత్రి పదవి విషయంలో అధిష్టానం తనకు హామీ ఇచ్చిందని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్షాలను నిందించడం మానేసి, ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు చెప్పాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

సోషల్ మీడియా విషయంలో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటిన తర్వా బోడ మల్లన్న అన్నట్లు సీఎం రేవంత్ వైఖరి ఉందని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా జర్నలిస్టులపై మండిపడిన సంగతి తెలిసిందే. ఆ విషయంలోనే ఇప్పటికే ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. తాజాగా మరోసారి టార్గెట్ చేశారు. అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్ లో బీఆర్ఎస్ ఉందని తెలిపారు. అసెంబ్లీకి రాని కేసీఆర్.. ముందుగా తన ప్రతిపక్ష హోదా పదవికి రాజీనామా చేయాలన్నారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పై కన్నేసిన డొనాల్డ్ ట్రంప్

ఈ ప్రాజెక్టుల ద్వారా ఎనిమిది మిలియన్ చదరపు అడుగుల రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరగనుంది. దీని ద్వారా ఆ సంస్థ ఎంత ఆదాయాన్ని పొందుతుందనేది ఇంకా వెల్లడి కాలేదు. ఈ సంవత్సరంలో పూణే, గుర్గావ్, హైదరాబాద్‌లలో మొత్తం 4.3 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు ప్రాజెక్టులు ప్రారంభం అయ్యాయి. ఇది ట్రంప్ ఆర్గనైజేషన్ నిర్దేశించుకున్న టార్గెట్ లో సగానికి పైమాటే. 2012లో భారత్ లో అడుగు పెట్టిందీ సంస్థ. అప్పటి నుండి.. మొత్తం 11 మిలియన్ చదరపు అడుగుల మేర రియల్ ఎస్టేట్ నిర్మాణాలను పూర్తి చేసుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం నాటికి అభివృద్ధి చేసిన మూడు మిలియన్ చదరపు అడుగులతో పోల్చుకుంటే నాలుగు రెట్లు ఎక్కువ. రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాతే.. ట్రంప్ ఆర్గనైజేషన్ కార్యకలాపాలు వేగం పుంజుకొన్నాయి.

ఈ కొత్త ప్రాజెక్టుల విక్రయాల సామర్థ్యం కనీసం 15,000 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా. ఈ సంవత్సరం మార్చిలో పూణేలో తమ మొదటి వాణిజ్య అభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించినప్పుడు ట్రైబెకా ఈ విషయాన్ని వెల్లడించింది. నిర్మాణ వ్యవహారాల్లో ట్రంప్ ఆర్గనైజేషన్ నేరుగా పెట్టుబడి పెట్టదు గానీ.. బ్రాండ్ లైసెన్స్ ఫీజులు లేదా డెవలప్‌మెంట్ ఫీజుల ద్వారా ఆదాయాన్ని పొందుతుంది. ఈ ఫీజులు నిర్మాణంపై ఆధారపడి ఉంటాయి లేదా ప్రాజెక్ట్ విక్రయాలలో 3-5 శాతం వాటా రూపంలో ఉంటాయి. ఈ ఆస్తులు సాధారణంగా



లగ్జరీ డెవలప్‌మెంట్‌లుగా ప్రచారం చేస్తుంది ట్రైబెకా సంస్థ. డొనాల్డ్ ట్రంప్ పేరును ఉపయోగించుకుంటుంది. ఫలితంగా వాటికి ఎక్కువ డిమాండ్ ఏర్పడుతుంది.

భారత్ లో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు ఎక్కువ శాతం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (%=ఌ%), లోధా గ్రూప్, ఎం3ఎం, బ్రిగేడ్ డెవలపర్స్, పంచశీల్ రియల్టీ, ఐఆర్ఏ ఇన్‌ఫ్రా, యూనిమార్క్ వంటి ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలు అమలు చేస్తున్నాయి. కల్పేష్ మెహతా నేతృత్వంలోని ట్రైబెకా డెవలపర్స్ భారత్ లో ట్రంప్ ఆర్గనైజేషన్ అధికారిక భాగస్వామి. న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తోంది ట్రంప్ ఆర్గనైజేషన్. వివిధ వ్యాపార సంస్థలకు ప్రధాన హెూల్డింగ్ కంపెనీగా పనిచేస్తోంది. రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ వంటి అనేక పరిశ్రమలలో విస్తరించి ఉన్న అనుబంధ సంస్థల ద్వారా ఇది కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

డొనాల్డ్ ట్రంప్ దీన్ని తన పేరు మీద స్థాపించారు. మెజారిటీ వాటా కూడా ఆయనదే. ఆయన కుమారులు డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లుగా ఉన్నారు. 2017 జనవరి 20వ తేదీన అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసేంత వరకు ట్రంప్ ఈ సంస్థ ఛైర్మన్ గా వ్యవహరించారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ గా పని చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తన కుమారులకు ఈ బాధ్యతలను అప్పగించారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన కొద్ది రోజులకే, ట్రంప్ ఆర్గనైజేషన్ 2024 నవంబర్ 14న భారతదేశంలో ట్రంప్ బ్రాండ్ పేరును లైసెన్స్ చేయడానికి నాలుగు కంపెనీలను ప్రారంభించింది.

డీటీ మార్క్స్ నోయిడా 94 ఎల్ఎల్పీ, డీటీ మార్క్స్ గుర్గావ్ 111 ఎల్ఎల్పీ, డీటీ మార్క్స్ గుర్గావ్ 69 ఎల్ఎల్పీ, డీటీ మార్క్స్ పూణే ముంధ్వా ఎల్ఎల్పీ. అమెరికా ఎన్నికలకు ఒక నెల ముందు అంటే అక్టోబర్ 16వ తేదీన డీటీ మార్క్స్ హైదరాబాద్ ఎల్ఎల్పీనీ ఆయన స్థాపించారు. 2024లో కూడా ట్రంప్ ఆర్గనైజేషన్ భారత్ నుండి 12 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ట్రైబెకా వ్యవస్థాపకుడు కల్పేష్ మెహతా, యూనివర్శిటీ ఆఫ్ పెన్సిల్వేనియా వార్టన్ స్కూల్ పూర్వ విద్యార్థి. గత నవంబర్‌లో హిందుస్తాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, వార్టన్ పూర్వ విద్యార్థి అయిన ట్రంప్ ను ఒక ప్రొఫెసర్ ద్వారా పరిచయం చేశారని, ఆ పరిచయమే ఈ ఒప్పందానికి దారితీసిందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో
# దొంగ దీక్షలు: కవిత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి ఉట్టి , ఉట్టి ధర్నాలు చేయడం కాదని రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము సామాజిక తెలంగాణ కోసం పోరాడుతున్నట్లు ప్రకటించారు. జయశంకర్ మార్గంలో నడుస్తామని కవిత తెలిపారు. కేసీఆర్ చెప్పినట్లు.. జయశంకర్ ఆలోచనా విధానంతో తెలంగాణ జాగృతి ముందుకువెళ్తోందని వెల్లడించారు. జై తెలంగాణ అనని రేవంత్ రెడ్డి సామాజిక తెలంగాణ ఎలా తెస్తారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నాడి ఆవిర్భవించిన తెలంగాణ జాగృతి వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కీలక ప్రసంగం చేశారు. 'అస్తిత్వ పరిరక్షణ కోసం ఏర్పాటైన సంస్థ జాగృతి. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లింది. జయశంకర్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరమయ్యాడు' అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. 'జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నాం. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ అనేక సార్లు చెప్పాడు. రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలు వారికి సమన్యాయం జరగాలని చెప్పేవారు. వారి బాటలోనే జాగృతి ముందుకు వెళ్తుంది' అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. జై తెలంగాణ అనని రేవంత్ రెడ్డి సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి ఉట్టి , ఉట్టి ధర్నాలు చేయడం కాదని స్పష్టం చేశారు. జయశంకర్ స్ఫూర్తితో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్తుందని ప్రకటించారు.

'బీసీల కోసం 72 గంటల పాటు దీక్షకు కూర్చుంటే కోర్టు నుంచి మాకు అనుమతి రాలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు కాదు , నిజమైన దీక్షలు చేయాలి' అని రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15వ తేదీలోపు పెద్ద ఎత్తున నూతన కమిటీలు ఏర్పాటు ఉంటుందని ప్రకటించారు. జాగృతిలోకి వచ్చేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని.. అన్ని వర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

'కాంగ్రెస్, బీజేపీలు చిత్తశుద్ధితో పని చేయాల్సి ఉండగా ఆ దిశగా అడుగులు వేయడం లేదు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుంది. భవిష్యత్‌లో అనేక పోరాటాలు నిర్వహిస్తాం' అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల పై బండి సంజయ్ మాట్లాడకపోతే విచిత్రమని చెప్పారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండొద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నాడు. బీజేపీ బీసీలను మోసం చేస్తోంది' అని కవిత తెలిపారు తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించినట్లు గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకొని వెళ్లాలని డిమాండ్ చేశారు.

## భర్త చెవుల్లో గడ్డిమందు పోసి చంపేసిన భార్య

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కరీంనగర్‌లో ఓ భార్య తన భర్త కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పెద్దగా పట్టించుకోవడం లేదని.. మళ్లీ తానే డెడ్ బాడీ దొరికిందని సమాచారం ఇచ్చింది. ఇదేదో తేడాగా ఉందని పోలీసులు ఆమె కాల్ డేటా, ఫోన్ లొకేషన్ బయటకు తీస్తే అసలు విషయం బయటపడింది. ఆమె లవర్ తో కలిసి భర్తను హత్య చేసి.. తప్పించుకోవడానికి ప్లాన్ చేసి..దొరికిపోయినట్లుగా గుర్తించారు.

కరీంనగర్లో ఉండే రమాదేవి భర్త .. గ్రంథాలయంలో స్వీపర్ గా పని చేస్తూంటాడు. రమాదేవి సర్వపిండి అమ్ముతూ ఉంటుంది. రమాదేవి సర్వపిండికి ఫిదా అయిన కర్రె రాజయ్య అనే వ్యక్తి రోజూ బండి దగ్గరకు వచ్చేవాడు. సర్వపిండి కొనడంతోపాటు రమాదేవితో కూడా మాటలు కలిపాడు. మెల్లగా వివాహేదర బంధంలోకి లాగేశాడు. ఇద్దరూ అడ్వాన్స్ అయిపోయారు. అయితే వీరి మధ్య ఏదో జరుగుతోందని భర్త సంపత్ కు డౌట్ వచ్చి నిలదీయడం ప్రారంభించాడు.

దీంతో రమాదేవి, రాజయ్య ఇద్దరూ కలిసి సంపత్ ను అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ చేశారు. అయితే చాలా మర్డర్ కేసుల్లో ఇలా భర్తను చంపేసి దొరికిపోతున్నారమని..మనం అలా దొరక్కూడదని అనుకున్నారు. రమాదేవి యూట్యూబ్ లో వెదికింది. విషం కలిపి చంపడం సహా చాలా కాంబినేషన్లు వెదికింది. కానీ ఇలాంటి ప్రయోగాలు చేసిన చోట దొరికిపోయారు. అందుకే కొత్తగా ప్రయత్నించాలనుకున్నారు. విషం పెట్టకూడదు.. కత్తులతో పొడవకూడదు.. గొంతు పిసకకూడదు..ఇలా అన్ని ఆప్షన్స్ వద్దనుకున్నాక..ఎవరూ చేయని విధంగా చెవుల్లో గడ్డి మందు పోసి చంపవచ్చని గుర్తించారు. ఆ ప్లాన్ అమలు చేయాలని నిర్ణయించుకున్నారు.

తర్వాత మంచి రోజు చూసుకుని సంపత్ ను పార్టీకి పిలిచి స్కెచ్ అమలు చేసిన ప్రియుడు రాజయ్య. మద్యం మత్తులో కిందపడిపోగానే చెవిలో గడ్డి మందు పోశాడు రాజయ్య- అతను చనిపోగానే రమాదేవికి ఫోన్ చేసి సంపత్ చనిపోయాడని సమాచారం ఇచ్చాడు రాజయ్య. భర్త కనిపించడంలేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య రమాదేవి పోలీసులు హడావుడిగా రాజయ్య డెడ్ బాడీ కోసం వెదుకుతారని అనుకుంది. కానీ పట్టించుకోకపోయే సరికి.. డెడ్ బాడీ దొరికిందని పోలీసులక సమాచారం ఇచ్చారు. పోలీసులకు అంతా తేడాగా ఉండటంతో కాల్ డేటా, ఫోన్ లొకేషన్, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. తామే హలిత్య చేసినట్టు రమాదేవి, రాజయ్య అంగీకరించారు. వీరికి సహకరించిన శ్రీనివాస్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

## బాలానగర్ పీఎస్ కొత్త డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా సక్రామ్



**కూకట్ పల్లి, విశాలభారతి:**
బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు నూతన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా బి. సక్రామ్ బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్‌కు చెందిన పోలీసు అధికారి అయిన సక్రామ్, గతంలో ఈ స్థానంలో ఉన్న డిఐ నాగిరెడ్డి సీఐడీకి బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. బుధవారం సక్రామ్ తన విధులను ప్రారంభించారు. సక్రామ్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా స్టేషన్‌లోని నేరాల నివారణ కార్యకలాపాలను, కేసుల దర్యాప్తును పర్యవేక్షిస్తారు. పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దకాలంగా పోలీసు శాఖలో పనిచేస్తున్న సక్రామ్, ఇంతకుముందు నర్సింగ్గి, కేపీహెచ్‌బీ, చౌదరిగూడెం, రాయదుర్గం వంటి కీలక పోలీస్ స్టేషన్లలో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. తన సుదీర్ఘ అనుభవంతో బాలానగర్ పరిధిలో నేరాలను అరికట్టి, ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు కృషి చేస్తానని సక్రామ్ తెలిపారు.

## బీసీల కోసం గర్జించిన
# సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

**కోట్ల మంది ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి జంతర్ మంతర్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి సవాల్ విసిరారు. డిమాండ్ ఆమోదిస్తారా మిమ్మల్ని గద్దె దించాలా అంటూ ప్రశ్నించారు. మా ఆలోచనలను మా బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు అంటూ రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.**

**బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన మోదీకి లేదు**

**మోదీ మన బద్ధ శత్రువు అని పేర్కొన్న రేవంత్ రెడ్డి బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదన్నారు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్ రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావు సైతం బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. తెలంగాణలో బలహీనవర్గాల ఓట్లు అడుగుతున్న వీరంతా ఏం చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు.**

**టిఆర్ఎస్ కు తెలంగాణలో పేగుబంధం కూడా తెగిందా?**

**ఇక పేరు బంధం తెగిన టిఆర్ఎస్ కు, తెలంగాణలో పేగుబంధం కూడా తెగిందా అంటూ ప్రశ్నించారు. ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా అంటూ నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం ఆపేది లేదని, కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్ సాధించి తీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.**

# బీజేపీ నెక్స్ట్ టార్గెట్ రేవంత్.?

2014 ఎన్నికల హామీలో భాగంగా నాటి ప్రధాని మోడీ తిరుపతి సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ప్రకటించారు, ఆ తరువాత ఆ హామీని ప్యాకేజ్ రూపంలోకి మార్చి ఆంధ్రుల ఆత్మగౌరవం మీద కొట్టారు. దీనితో ప్రజల అభీష్టం మేరకు ఏపీకి ప్రత్యేక హెూదా కావాల్సిందే అంటూ గళం విప్పిన నాటి ముఖ్యమంత్రి బాబు 2019 లో ప్రతిపక్షానికే పరిమితం కావాల్సి వచ్చింది. ఇక ఇదే మాదిరి 2023 ఎన్నికలకు ముందు కేంద్ర రాజకీయాలలో చక్రం తిప్పుతా, ప్రాంతీయ పార్టీ నుంచి తెరాస ను జాతీయ పార్టీగా ప్రకటిస్తున్నా, ప్రధాని మోడీకి నేనే ప్రత్యామ్నాయ నాయకుడిని అంటూ నానా హంగామా చేసిన బిఆర్ఎస్ అధినేత, అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ చివరికి ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ ప్రజలకు సైతం ముఖం చూపించలేని పరిస్థితిలో పడ్డారు.

ఇదే బాటలో ఆవేశంగా వెళ్లి బొక్కబోర్లా పడిన మరో ముఖ్యమంత్రి, హస్తినలో హ్యాట్రిక్ విజయం అందుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ ని కట్టడి చెయ్యాలని ఉర్రుతలూగిన ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్. లిక్కర్ స్కాం లో కవిత తో పాటుగా అరెస్టయ్యి జైలుకెళ్లొచ్చిన కేజ్రీవాల్ తన నిర్దోషిత్వాన్ని ప్రజా కోర్టులోనే తేల్చుకుంటా అంటూ బీజేపీ పెద్దల మీద సవాల్ చేసి మరి ఢిల్లీ ఎన్నికలలో పోటీ చేసారు. దాని ఫలితం చివరికి ఆప్ తో పాటు కేజ్రీవాల్ సైతం ఓటమిని మూటకట్టుకున్నారు. ఇలా ఈ మూడు సందర్భాలలోనూ బీజేపీ ని ఎదిరించి మోడీ %-% షాలను ధిక్కరించిన ముఖ్యమంత్రులు తమ పార్టీని ప్రతిపక్షానికి పరిమితం చేసుకోవడంతో పాటుగా కేసులను నెత్తినేసుకున్నారు, అవినీతి మరకలు అంటించుకుని జైలుకెళ్ళొచ్చారు.

ఇక్కడ బిఆర్ఎస్ విషయంలో పార్టీ అధినేత కు బదులు అధినేత కుమార్తె కవిత ఆ అరెస్టుల భారాన్ని మోస్తూ, జైలు జీవితాన్ని అనుభవించారు. అయితే ఇప్పుడు కాళేశ్వరం రూపంలో ఈ జైలు జీవితం కేసీఆర్ ను నీడలా వెంటాడుతుంది. ఇక ఇప్పుడు వీరిబాటలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం బీజేపీ పై విరుచుకుపడుతున్నారు, మోడీ, షాల పై బస్తీమే సవాల్ అంటూ రెచ్చిపోతున్నారు. అంటే రానున్న భవిష్యత్ కాలంలో రేవంత్ రెడ్డి కూడా బాబు, కేసీఆర్, కేజ్రీవాల్ మాదిరి నిందలు మోయాల్సిందేనా.? కాంగ్రెస్ పార్టీ కూడా టీడీపీ, బిఆర్ఎస్, ఆప్ లెక్క ప్రతిపక్షానికి పరిమితం అవ్వాల్సిందేనా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## నిర్మాణాల కోసం అక్రమ ఇసుక దందా చేసిందే బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆద్వరంలో ఎస్సీ,ఎస్టీ,బిసి సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్,కాడబోయిన గణేశ్ అధ్యక్షతన మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు,విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి పాల్గొని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అక్రమ ఇసుక రవాణా,ఇసుక దందాకు పాల్పడుతున్నారనడం హాస్యాస్పదంగా ఉందని,అసలు ఇసుక రవాణా,ఇసుక దందాకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ అని,దేవరుప్పుల మండలంలో మా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరుపేదలకు 466ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని,అందులో 380ఇండ్లకు భూమి పూజ చేశామని,ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారికి ఒక ఇంటికి 12ట్రాక్టర్ల ఇసుకకు మూడు విడతల్లో అందజేసేందుకు తహసీల్దార్ ఒక ప్రణాళిక ప్రకారం లబ్ధిదారులకు పర్మిషన్ ఇస్తున్నారని,అది మీకు తెలియక ఇష్టానుసారంగా మాపై మాట్లాడితే బాగుండదని,మీరు చేసిన అక్రమ ఇసుక గురించి ప్రజలందరికీ తెలుసని,ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ధర్నాలు చేస్తున్నారని,మీరు అధికారంలో ఉన్నప్పుడు డబుల్ బెడ్రూం ఇండ్లు,చెక్ డ్యాంలు కాంట్రాక్టర్లకు అప్పజెప్పి వారితో కుమ్మక్కై ఇసుక లేని మండలంలో ఇసుకను టిప్పట్లతో ఇష్టానుసారంగా అమ్ముకుంది మీరు కాదా?దాదా సాహెబ్ కాలనీ నుండి అక్రమ ఇసుక రవాణా,ఇసుక దందాకు పాల్పడింది మీరు కాదా?కానీ ఏ రోజు మిమ్మల్ని విమర్శించలేదని,మీకు కుళ్ళు కుతంత్రాలు ఉండొచ్చేమోగాని,మాకు,మా నాయకురాల్లకు అలాంటివి లేవని,తప్పు చేస్తే ఎవరిని వదలమని,ఆఖరికి అది కాంగ్రెస్ కార్యకర్త అయినా సరే వదిలే ప్రసక్తే లేదని,మా నాయకురాల్లపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని,ట్రాక్టర్ లేని వాళ్ళకు ట్రాక్టర్ కొనిచ్చి ఇసుక అమ్మిచ్చిన చరిత్ర దయాకర్ రావుదని,దొంగతనం చేసింది మీరు మాపై దొంగతనం మోపడం ఏంటని,దొంగలే మీ వెనకాలే ఉన్నారని,మా నాయకురాళ్లు చర్లపాలెంలో పేదలకోసం రెండెకరాల్లో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తుందని,ఝాన్సీరెడ్డి గారి గురించి దయాకర్ రావుకు తెలుసు కాబట్టే ఈ రోజు వరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదని,అటువంటి మా నాయకురాళ్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవీందర్,రెడ్డి రాజుల రమేశ్,తోటకూరి పాండు కృష్ణ,మాజీ సర్పంచులు రెడ్డి రాజుల రమేశ్, కుర్నాల రవి,మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,పారిపెల్లి శ్రీనివాస్, దావేర అనిల్,దుద్దుల సత్తయ్య,దౌపాటి రవి,నర్సయ్య,తీగల వెంకన్న, చింత నిఖిల్, రవి,రాజు,మండల నాయకులు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ వర్ధంతి వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆద్వరంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి,ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి,మండల ఎస్సీ,ఎస్టీ, బిసి సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్,కాడబోయిన గణేశ్,మండల నాయకులు బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవీందర్,రెడ్డి రాజుల రమేశ్,తోటకూరి పాండు కృష్ణ,మాజీ సర్పంచులు రెడ్డి రాజుల రమేశ్, కుర్నాల రవి,మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,పారిపెల్లి శ్రీనివాస్, దావేర అనిల్,దుద్దుల సత్తయ్య, దౌపాటి రవి,నర్సయ్య,తీగల వెంకన్న,చింత నిఖిల్, రవి,రాజు, ప్రభాకర్, మండల నాయకులు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్‌లో...**




ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిఆర్టి ఉపాధ్యాయులు భూక్యా భరత్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి, తన జీవితాన్నే త్యాగం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు జయంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించి వారి త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణం లో జయశంకర్ సార్ పాత్ర అనిర్వచనీయమైనదని అన్నారు. పుట్టుక నాది చావు నాది కాని నా బ్రతుకంతా తెలంగాణది అని ఎలుగెత్తి చాటిన గొప్ప నాయకుడు సార్ అంటూ కితాబిచ్చారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న సబ్బండ కులాలను, అన్ని వర్గాలను, అన్ని రకాల వ్యక్తులను, శక్తులను తన మేధస్సుతో ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని మహెూన్నతమైన స్థానంలో నిలబెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో నిర్విరామంగా కృషిచేసిన జయశంకర్ సార్ త్యాగాలను వారి స్ఫూర్తిని నేటితరం యువకులు గుర్తుంచుకొని వారి స్ఫూర్తిని తర్వాతి తరాల వారికి అందే విధంగా కృషి చేయాలని అన్నారు.

**మునుగోడులో...**



ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన వనం లింగయ్య మాట్లాడుతూ గద్దర్ తన ఆటపాటలతోటి సమాజాన్ని చైతన్యపరిచి చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచి తరతరాలకు ఉద్యమస్ఫూర్తి అందించిన పోరాట పొలికేక గద్దర్ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రడం నరసింహ రావు మేడి సైదులు బొల్లుగ్ ఉపేందర్ గంట నగేష్ మాల్గు యాదయ్య బొల్లూరి రవి కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## మందిరాలకు ప్రహరీ గోడలకు భూమి పూజ



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం సింగరాజుపల్లి గ్రామంలో అంబేద్కర్ భవనానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయ సహకారాలతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొండ పెద్ద మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ఎల్లమ్మ గుడి చర్చిలకు ప్రహరీ గోడ నిర్మించడానికి భూమి పూజ చేసి పునాది ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కొండ పెద్ద మల్లారెడ్డి మాట్లాడుతూ, మన గ్రామంలోని అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి ల సహాయ సహకారాలతో ఏర్పరచుకుంటున్నామని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం%శీ% ఎంచుకున్న గ్యారెంటీలు అన్ని నెరవేర్చడానికి ఏకాగ్రతతో ఉన్నారని తెలియజేశారు. పేద ప్రజల అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మా గ్రామంఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేడ రామయ్య, మేడ. ఏసోబు, నల్ల యాదగిరి, మేడ.నాగభూషణం, తాళ్ల పెల్లి ఐలయ్య, రాపాక.ఐలయ్య, రాపాక నర్సయ్య, కొంగరి రాములు, మేడ రాములు, రాపాక రోషాలు, మేడ యాదగిరి,మేడ రాజు, తాళ్ళ పెల్లి భిక్షపతి,మేడ యాదగిరి, రాపాక సురేందర్, కొంగరి రాజయ్య,తాళ్లపెల్లి వేణు, ఐలయ్య, మరియు గ్రామ పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
07.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## కాలనీ అభివృద్ధి పనులపై కార్పొరేటర్‌కి వినతిపత్రం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని శంకర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ సమస్యలపై స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కి సీసీ రోడ్ల నిర్మాణమునకు వినతిపత్రం ఇవ్వడంతో కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి స్పందించి పటిష్టమైన ప్రణాళిక తో శంకర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమునకు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్,సంక్షేమ సంఘం సభ్యులు జనార్దన్, అంజయ్య తోపాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**డా. నిషాంత్**

**కురవి, విశాలభారతి:**
కురవి మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్ లో ఫిజియోథెరపీ క్యాంపు దివ్యాంగ విద్యార్థి, విద్యార్థినీ పిల్లలు ఫిజియోథెరపీ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం (0 నుండి 18సం) వున్న పిల్లలు ఈ క్యాప్ సద్వినియోగం కోరారు. ప్రతి బుధవారం,శుక్రవారం క్యాంపు నిర్వహించబడుతున్నది, పిల్లలు సద్వినియోగ పరుచుకోవాలని డా.నిషాంత్ తెలిపినారు. కాళ్ళు, చేతులు వంకర గా ఉన్న పిల్లలు కు (ఆర్థోపెడిక్, సెరిబ్రెల్ పాల్సి) ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని అన్నారు. వారిపట్ల తగు జాగ్రత్తలు పాటించాలని పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ బాలాజీ, నల్లెల్ల ప్రధానోపాధ్యాయులు మహిపాల్, డాక్టర్, నిషాంత్ తో పాటు ఐఇఆర్ పి లు వీరేందర్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు**

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించుకోవాలని జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు సూచించారు. మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్‌లను బుధవారం జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కే. రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నిరంజన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు మెరుగవడానికి ఇటువంటి ఆధునిక సదుపాయాలు అవసరమన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు సమాజం కూడా భాగస్వామిగా మారాలని ఆకాంక్షించారు.
విద్యార్థులు ఈ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నెక్నంపూర్ పెద్ద చెరువును అభివృద్ధి చేయాలి

**బిఆర్ఎస్ నేతల డిమాండ్**

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
మణికొండ మున్సిపల్ పరిధిలోని నెక్నంపూర్ పెద్ద చెరువును ప్రభుత్వం వెంటనే అభివృద్ధి చేయాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. స్థానికంగా నివాసం ఉంటున్న వారు పడుతున్న బాధలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం బుధవారం చెరువును పరిశీలించారు. 99 ఎకరాల నెక్నంపూర్ ఇబ్రహీం బాగ్ పెద్ద చెరువు ప్రస్తుతం కుచించుకుపోయిందని మండిపడ్డారు. మణికొండ మునిసిపల్ పరిధిలో నివసించే లక్షలాది ప్రజలు విసర్జిస్తున్న మురుగు నీటితో చెరువు నిండి పోయిందన్నారు.గత ప్రభుత్వం 2022 లో సర్వే నెంబర్ 32 నుంచి 44 వరకు ఉన్న ప్రభుత్వ ఆధీనంలో ఉన్న శిఖం భూముల్లో పది ఎకరాలు మురుగునీటి శుద్ధి వ్యవస్థను నిర్మించాలని తలపెట్టినా అది కార్యరూపం దాల్చలేదన్నారు.
చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ కొంతమేర ఆక్రమణకు గురి అయిందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చెరువును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాం ధూళిపాళ, మాజీ కౌన్సిలర్ పద్మారావు, మణికొండ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సాంబయ్య గుడి పునర్నిర్మాణానికి భూమి పూజ



**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండలంలోని బైపాస్ రోడ్డు పక్కన నిర్మిస్తున్న సాంబయ్య (శివుడు)గుడి పునర్నిర్మాణానికి బుధవారం వేద పండితులతో కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ మంగి రాములు మహారాజ్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగి రాములు మహారాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికను కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక భక్తుడు గుడి పునర్నిర్మాణం లో భాగస్వాములు కావాలని కోరారు. గుడి కొరకు తోచినంత సహాయం చేసి భగవంతు డు కృపకు పాత్రులు కావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిన్న ముత్యం వైస్ చైర్మన్ తాటికాయల సాగర్ కార్యదర్శి ఏకేరి పెద్ద ముత్యం,గ్రామ పెద్ద మనుషులు ఏర్రంమురళి, దమ్మాయి సుధాకర్,సాంబారు లక్ష్మి నారాయణ , డైరెక్టర్ లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాధపూర్ గ్రామం నందు మాజీ సర్పంచ్ ఆలయ ఫౌండర్ యేళ్ల అలివేలు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ ఏడు తలకాయల మైసమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ట ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ యేళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ... అనాజ్ పూర్ గ్రామం నందు తమ వ్యవసాయ క్షేత్రం నందు వెలసిన మైసమ్మ తల్లిని తమ పూర్వీకుల నుండి వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ దేవాలయ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు, దేవాలయం నందు గత రెండు రోజులుగా అమ్మవారికి ప్రత్యేక పూజలను చేయడం జరుగుతుందని బుధవారం ఉదయం అమ్మవారి ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం జరిగిందని ఆలయ ఫౌండర్ తెలిపారు, కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అనాజ్ పూర్ గ్రామ పెద్దలు కుల సంఘ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కురవిలో
## వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు

- ఎరువుల అమ్మకాలపై కఠిన ఆదేశాలు
- మోదుగుల గూడెంలో పౌల్ట్రీ ఫారంపై ప్రత్యేక దృష్టి
- విజయనిర్మల పర్యటనలో భాగంగా సమీక్ష
- నానో యూరియాతో భద్రమైన సాగు భవిష్యత్తు
- యూరియా వృథా నివారణకు కొత్త సూచనలు



**కురవి, విశాలభారతి:**
మండల కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల విస్తృతంగా పర్యటించారు. మోదుగుల గూడెం లోని పౌల్ట్రీ ఫామ్ లో తనిఖీ చేశారు. ఆకస్మికంగా ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రైతుల సంతకాలు తీసుకున్న తర్వాత మాత్రమే వారికి ఎరువులు అమ్మాలని, ఎరువుల అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారానే చేయాలని ఆదేశించారు. అక్కడ ఉన్న యూరియా నిల్వలను ఈపాస్ మిషన్లతో సరిపోల్చి తేడాలు ఉన్నా యెడల చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. అదేవిధంగా సొసైటీ పరిధిలో గలిగిన కొంతమంది రైతులతో ఆమె ముచ్చటిస్తూ మనం వాడే యూరియాలో దాదాపు 35% యూరియా గాలిలో కలిసిపోవడానికి, నీళ్లలో కరిగి వృధాగా పోతుంది కాబట్టి మనము యూరియా వాడకాన్ని తగ్గించాలని ఒక పంటకు వేసే డోసులలో కనీసం ఒకడోస్ అయినా సరే నానో యూరియాతో ప్రత్యామ్నాయంగా తీసుకున్నట్లయితే యూరియా కొరతను అతిక్రమించవచ్చని అలాగే అధిక ధరలపై ఎవరైనా అమ్మినట్లయితే నేరుగా ఆమెకి ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, సీరేవో జితేందర్, శ్రీపాల్, రాధాకృష్ణ మరియు పలు గ్రామాలకు చెందిన రైతులు కలరు.



### నులి పురుగుల నిర్మూలనపై
## అవగాహన సదస్సు

**ఆర్మూర్, విశాలభారతి:**
జాతీయ నులి పురుగుల నిర్మూలనపై నందిపేట్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్స్, అంగన్వాడి సూపర్వైజర్స్, కళాశాల ప్రధానోపాధ్యాయులకు బుధవారం డాక్టర్ ప్రవీణ్ , మండల విద్యాధికారి అవధూత గంగాధర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 11వ, తారీఖున ప్రారంభమయ్యే నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో 1-2 వయసు గల పిల్లలకు ఆల్బ%శీ%డజోల్ మాత్ర 200 యంగ్ మరియు2-19 సంవత్సరాల పిల్లలకు 400 ఎంజి మాత్రాలను వేయించాలని సూచించారు. పిల్లలందరికీ సంపూర్ణ ఆరోగ్యం శారీరకంగా మానసిక అభివృద్ధికి తోడ్పడుతుందని మరియు రక్తహీనత ను నిర్మూలిస్తుందని తెలిపారు. గురువారం చేవట్టే ర్యాలీని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పీహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ భాస్కర్, హేమలత ప్రైవేట్ స్కూల్స్, అంగన్వాడి సూపర్వైజర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే
## మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**పిఎ శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామన్న మంచిరెడ్డి**



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పి.ఎ) కుంబం శ్రీనివాస్ తండ్రి కుంభం నారాయణ (85) స్వర్గస్తులైనారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. నారాయణ మృతి పట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. నారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం మధ్యాహ్నం వారి స్వగ్రామం నల్గొండ జిల్లా ,చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో జరిగిన నారాయణ అంత్యక్రియలకు హాజరైన మంచిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి , సత్తు వెంకటరమణారెడ్డి , జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి , మాజీ ఎంపిపిలు కృపేష్ , నర్మద , మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్ , మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు , కర్నాటి రమేశ్ గౌడ్ , చీరాల రమేశ్ , కొత్త కిషన్ గౌడ్ , నాయకులు లెక్కల విఠల్ రెడ్డి , డాక్టర్ మంద సురేష్ , జిల్లా న్యాయవాదుల సంఘం కార్యదర్శి పాలకూర్ల వెంకటేష్ గౌడ్ , చక్రవర్తి గౌడ్ , పాశం దామోదర్ , అనంతుల వెంకటేశ్వర్ రెడ్డి , చిన్నయ్య , తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి , బహదూర్ నాయక్ , జెర్కోని రాజు , శంకర్ నాయక్ , జానీపాష , ఖాజా మహ్మద్ , పాశం పవన్ , పాతూరి రవిగౌడ్ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్ బిల్లును
## మోడీ ప్రభుత్వం ఆపలేదు

**టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్**



**ఎల్బీనగర్, విశాలభారతి:**
బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , ఏఐసిసి తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ , ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు, తదితర పార్టీ నేతలతో కలిసి మధు యాష్కి గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో జరిగింది మత గణన కాదు, కుల గణన అని పేర్కొన్నారు. మండల్ వ్యవస్థను కమాండల్ తో అడ్డుకోవాలని ఆరోజు బీజేపీ కుట్ర చేసిందని.. ఇప్పుడు కూడా బీసీ రిజర్వేషన్ ను అడ్డుకోవాలని చూస్తుందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ గుంటనక్కల్లా అడ్డుకోవాలని చూస్తున్నాయని ఆరోపించారు.
సీఎం రేవంత్ రెడ్డి ఒక తపస్సులా.. రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ లో సామాజిక న్యాయం దిశగా పనిచేస్తున్నారు. సమగ్రంగా నిర్వహించిన కులగణపై బీజేపీ, బీఆర్ఎస్ లు ఆరోపణలు చేసినప్పటికీ.. ఏ ఒక్కరు కూడా తప్పు అని నిరూపించలేకపోయారన్నారు. బీసీ వర్గాల కోసం సీఎం రేవంత్ రెడ్డి నిలబడ్డారన, వారికి అండగా నిలబడి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు. నిజమైన సామాజిక న్యాయం కాంగ్రెస్ ద్వారానే సాధ్యమన్నారు. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం, కులగణన ఏమానుతో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించడంతో.. దిగివచ్చిన మోడీ ప్రభుత్వం అంగీకరించిందన్నారు.

## తల్లిపాలు అమృతం



**కురవి, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మోదుగులగూడెం గ్రామంలో, అంగన్వాడి సెంటర్ 123 లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కురవి సర్కిల్ సూపర్వైజర్ రమా మాట్లాడుతూ.. సంపూర్ణ మానసిక వికాసానికి గాను రెండేళ్ల వయసు వచ్చే వరకుపిల్లలకు తల్లిపాలు తాగించాలి, బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు ఇవ్వాలి, మురుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది, మెదడు చురుగ్గా పనిచేస్తుంది, తల్లిపాలు శిశుకు ప్రకృతి సహజ సిద్ధమైనవి సురక్షితమైనవి పూష్టికరమైనవే కాక సంపూర్ణ ఆహారం అమృత తుల్యమైన ఆంటీ బాడీస్ భలే పనిచేసే శిశువుకు రోగాలతో పోరాడే శక్తిని ఇస్తుందన్నారు. తల్లిపాల సులభంగా జీర్ణమై బిడ్డకు చక్కటి శారీరక మానసిక సాంఘిక ఆరోగ్య అభివృద్ధి తల్లి పాలు గట్టి పునాదులు అన్నారు తల్లి శరీరంలోని ప్రమాదకర బ్యాక్టీరియా బిడ్డ శరీరంలోకి చేరిన కీడు చేయకుండా తల్లిపాలు నిరోధిస్తాయని తెలిపారు.. తల్లిపాలలో ఉన్న ప్రోటీన్స్ ఫ్యాట్ కాలుష్యం తొందరగా గ్రహించబడి శిష్యులను విరోచనాలు నిమోనియా నుండి రక్షిస్తాయని వివరించారు.
చిన్నారుల తల్లిదండ్రులు క్రమంగా తప్పకుండా పాలు పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 123 సెంటర్ ని హెచ్.శైలజ,ఆర్, రజిత, జుజ్జూర్ తండ కె. అరుణ, భెగవత్ తండా కే.కళమ్మ, అసాలితండ సరిత, పిల్లలతల్లిదండ్రులు ,అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం
07.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



# ఘనంగా జయశంకర్ జయంతి



**ఎల్బీనగర్, విశాలభారతి :**
తెలంగాణా సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91 వ జయంతి సందర్భంగా పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో మన్సూరాబాద్ సహారా రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజు, మేడిగ శ్రీధర్, శనిగరపు స్వామి, మధుసూదన్ రావు, లింగస్వామి గౌడ్, పోచబోయిన జగదీశ్ యాదవ్, యాదగిరి నేత తదితరులున్నారు.

# గుండెపోటుతో కండక్టర్ మృతి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
గుండపోటుతో మృతి చెందిన ఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామానికి చెందిన నిర్మల బాలరాజ్ హయత్ నగర్ 2 డిపోలో ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు, మంగళవారం ఉద్యోగరీత్యా విధులకు హాజరుకాగా విధి నిర్వహణలో భాగంగా మధ్యాహ్నం 1:50లకు బస్సు డ్రైవర్ ఏ ఉపేందర్ తో కలిసి ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు, అనంతరం బస్ నైట్ హాల్ట్ కోసం అబ్దుల్లాపూర్మెట్లోని జెఎన్ఎన్ఆర్ కాలనీ నందు రాత్రి 10:45 లకు నిద్రపోవడం జరిగిందని రాత్రి 11: 20 లకు కండక్టర్ బాలరాజ్ కు ఛాతిలో విపరీతమైన నొప్పి రావడంతో వెంటనే డ్రైవర్ ఉపేందర్ 108 అంబులెన్స్ కు సమాచారం అందజేయడం జరిగిందని అన్నారు, రాత్రి 11:30లకు అంబులెన్స్ సిబ్బంది తో ఘటన స్థలానికి చేరుకొని బాలరాజును పరీక్షించగా తను అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు, అనంతరం మృతుడు బాలరాజ్ మేరకు కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా శ్రీ లీడ్ ఇండియా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవం



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
శ్రీ లీడ్ ఇండియా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నూతన కార్యాలయంలో ఎల్బీనగర్ బి వి కే థియేటర్ సమీపంలో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ వంశీ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ వంశీ మాట్లాడుతూ శ్రీ లీడ్ ఇండియా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కమిటీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మార్కెటింగ్ సభ్యులకు డైరెక్టర్లకు మాపై నమ్మకంతో మా కంపెనీ నందు ప్లాట్లను కొనుగోలు చేసినటువంటి కస్టమర్లకి ఇక్కడికి విచ్చేసిన పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.
శ్రీ లీడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పడిన మా యొక్క వెంచర్లు సాగర్ హైవే కొంగరకలాన్ నందు విల్లాస్ ఓపెన్ ప్లాట్లు, విజయవాడ హైవే రామోజీ ఫిలిం సిటీ, శ్రీశైలం హైవే కల్వకుర్తి షాద్ నగర్, కందుకూరు ప్రాంతాలలో మా యొక్క వెంచర్లును ఉన్నాయని, ఒక సంవత్సర కాలంలోనే 6 వెంచర్ల కంప్లీట్ చేయడం జరిగిందని హెచ్ఎండిఏ, డిటిసిపి,ఎల్పీ నెంబర్, రేరా అప్రూవల్ లేఅవుట్ గ్రేటర్ కమ్యూనిటీ సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.
స్పాట్ రిజిస్ట్రేషన్ 1970 లింక్ డాక్యుమెంట్లు కూడ మావద్ద కలిగిన ఉన్నాయని, మా వద్ద ప్లాట్లను కొనుగోలు చేసినటువంటి కస్టమర్లకు ప్రత్యేక డిస్కౌంట్ తో పాటు గిఫ్ట్ కూడ ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ప్లాట్లను కొన్న కస్టమర్లకు రెండు నుండి మూడు సంవత్సరాల కాల వ్యవధిలో వారు పెట్టిన పెట్టుబడికి రెండు రెట్లు ల్యాండ్ విలువ పెరిగే విధంగా వెంచర్ నందు అన్ని రకాల వస్తువులను పిల్లలకు పెద్దలకు భావితరాలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం, హైదరాబాద్లోనే కాకుండా తెలంగాణలో శ్రీ లీడ్ ఇండియా కంపెనీ రాబోవు రోజుల్లో మరిన్ని బ్రాంచ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ కస్తూరి రమేష్, వెంకటస్వామి,గణేష్, లక్ష్మణ్ గౌడ్, విజయ్, వినోద్, నాను తో పాటు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ త్యాగమే తెలంగాణ స్వప్నానికి బీజం

- సబ్బండ కులాల ఐక్యానికి మార్గదర్శి గుగులోతు రవినాయక్ ప్రశంసలు
- యువత జయశంకర్ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఉద్యమ నాయకుల పిలుపు



**కురవి, విశాలభారతి:**
కురవి మండల కేంద్రంలో ఆచార్య జయశంకర్ సార్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోతు రవినాయక్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి, తన జీవితాన్నే త్యాగం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. జయంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించి వారి త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణం లో జయశంకర్ సార్ పాత్ర అనిర్వచనీయమైనదని అన్నారు. పుట్టుక నాది చావు నాది కాని నా బ్రతుకంతా తెలంగాణది అని ఎలుగెత్తి చాటిన గొప్ప నాయకుడు అంటూ కితాబిచ్చారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న సబ్బండ కులాలను, అన్ని వర్గాలను, అన్ని రకాల వ్యక్తులను, శక్తులను తన మేధస్సుతో ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని మహోన్నతమైన స్థానంలో నిలబెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో నిర్విరామంగా కృషిచేసిన జయశంకర్ సార్ త్యాగాలను వారి స్ఫూర్తిని నేటితరం యువకులు గుర్తుంచుకొని వారి స్ఫూర్తిని తర్వాతి తరాల వారికి అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కిన్నెర మల్లయ్య, బండి దీపక్ గౌడ్, జాగృతి జిల్లా నాయకులు పేర్ల గణేష్, మాజీ ఎంపీటీసీ చిన్నం భాస్కర్, మంద కృష్ణ, అయిలీ వీరేందర్, బుడిగే మధు, భూక్య శ్రీనివాస్, శ్రీశైలం, కృపాకర్, హాథీరామ్, మోడెమ్ రాంబాబు,మంద సంతోష్, రడం ఉపేందర్, ఎల్దే విజయ్, ఐలి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బాలికను ఢీకొన్న ద్విచక్ర వాహనం



**కురవి, విశాలభారతి:**
పాఠశాల బాటలో బాలికపై విషాదం అలుముకుంది. బంచరాయితండ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం చేసేందుకు ప్రతినిత్యం మెయిన్ రోడ్డునుంచి పాఠశాల దాకా నడుచుకుంటూ వెళ్లే మూడ్ పావని అనే చిన్నారి విద్యార్థిని, ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే, బయ్యారం నుండి మహబూబాబాద్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం (ఆర్ వన్ ఫైవ్ %-% నంబర్ %టూ 28 ఖ% 7931) అదుపు తప్పి, పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తున్న పావనిని ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పావనికి ఎడమ కాలు విరిగింది. అంతేగాక తల భాగంలో తీవ్ర గాయాలు తలెత్తాయి. ఘటనను గుర్తించిన స్థానికులు, తల్లిదండ్రులు వెంటనే స్పందించి ఆమెను మహబూబాబాద్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పావనికి ప్రాథమిక చికిత్స అనంతరం ఎక్స్రే నివేదికలో ఎడమ కాలు పూర్తిగా విరిగినట్టు వైద్యులు నిర్ధారించారు. వెంటనే సిమెంట్ ప్లాస్టర్ వేసి శస్త్ర చికిత్స అవసరమై ఉంటే తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. తల గాయాల పరిణామాలను గమనించేందుకు స్కానింగ్ కూడా చేసినట్లు సమాచారం. ఈ ప్రమాద వార్త తెలిసిన వెంటనే పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, హాస్పిటల్కు చేరుకొని బాధిత బాలికను పరామర్శించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చిన్నారి పావనికి అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూడాలని వైద్య సిబ్బందిని కోరారు.
తానే దగ్గరుండి ఆమెకు కాళ్లకు సిమెంట్ ప్లాస్టర్ వేయించేందుకు ఏర్పాట్లు చేసి, నాణ్యమైన చికిత్స కోసం ప్రత్యేకంగా ప్రయత్నించానని తెలిపారు. దేవేందర్ మాట్లాడుతూ.. ఇది ఒక నిర్లక్ష్య డ్రైవింగ్ మూలంగా చిన్నారి జీవితంపై తీవ్ర ప్రభావం చూపించిన ఘటన. రోడ్లపై ఓవరుస్పీడ్, అప్రమత్తత లేకపోవడం వంటి కారణాలతో ఇలా చిన్నారులు నష్టపోవడం బాధాకరం. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరతాం. గ్రామంలో స్కూల్కి వెళ్లే చిన్నారులకు వేరే పాథ్వే లేకుండా బస్సు, బైక్ల రద్దీ మధ్య నడవాల్సి రావడమే ఈ ప్రమాదాలకు మూలం. అధికారులం వీటిపై వెంటనే స్పందించాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

# క్యూబాకు అండగా నిలబడతాం

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావనిది సేకరణ**



**తిరుమలగిరి, విశాలభారతి:**
క్యూబా పై అమెరికా ఆంక్షలు విధించడం మూలంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వారి ఆదుకునేందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసులు చేస్తున్నామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యూబా పై అమెరికా ఆంక్షలు అన్యాయమైనవి, అమానవీయమైనవి అన్నారు. ఈ ఆంక్షలు క్యూబా ప్రజల జీవితాన్ని తీవ్రంగా దెబ్బతిస్తున్నాయన్నారు. అగ్రరాజ్యం అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు వల్ల క్యూబా దేశం 65 ఏళ్ల నుండి నలిగిపోతుందన్నారు. అమెరికా ఆంక్షలు క్యూబా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీశాయన్నారు. అమెరికా యొక్క ఏకపక్ష ఆంక్షలు అనైతికమైనవి అని అన్నారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని ప్రపంచవ్యాప్తంగా అమెరికా చేస్తున్న దుర్మార్గాలను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయన్నారు. అమెరికాకు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న కమ్యూనిస్టు దేశాన్ని లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడు తుందన్నారు. దీని ఫలితంగా క్యూబా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా ఆహారం, ఔషధాలు, ఇందరం వంటి అత్యవసర వస్తువుల కొరత క్యూబా ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, సోమపంగా జానయ్య, జంపాల స్వరాజ్యం, మిట్టపల్లి లక్ష్మి, వనం సోమయ్య, కడెం లింగయ్య, కడారి లింగయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, చిత్తలూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాల వారోత్సవం

**వాజేడు, విశాలభారతి:**
వాజేడు మండలం పరది భువనపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ప్రోగ్రాం ఐసిడిఎస్ సూపర్వైజర్ జి అంజమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ ముర్రూ పాల గూర్చి వాటి ప్రాముఖ్యతను గూర్చి చెప్పడం జరిగింది .పుట్టిన పిల్లలకు కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి పోత పాలు పట్టించకూడదు ఆరు నెలలు నిండిన తర్వాత అన్నప్రాసన చేసి అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలి అని చెప్పడం జరిగింది. జన్మనిచ్చిన తల్లి, జన్మించిన ఏ శిశువు మరణించకూడదు గర్భిణీ స్త్రీలకు సమస్య వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రి వచ్చి డాక్టర్ సలహాలు చూసినట్లు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. పేరూరు ఆస్పత్రి హెచ్ ఓ పాయం వేణుగోపాల్, ఆస్పత్రి సిబ్బంది జి శ్రీదేవి ఎం. శారద, అంగన్వాడి కార్యకర్తలు జి. పార్వతి, సమ్మక్క ఏ. సుజాత పి .స్వరూప టి. వెంకటలక్ష్,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మిమిక్రీ విభాగం ఆధ్వర్యంలో హెచ్ ఆర్ కోలా సంస్మరణ సభ

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నందు రంగస్థలం కళల శాఖ మిమిక్రీ విభాగం ఆధ్వర్యంలో ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ సీనియర్ మిమిక్రీ కళాకారులు కీర్తిశేషులు హెచ్ ఆర్ కోలా సంస్మరణ సభ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించి రంగస్థలం శాఖ పక్షాన ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రంగస్థలం శాఖ కళల మిమిక్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజు హెచ్ ఆర్ కోలా తో తనకున్న అనుభవాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు, మిమిక్రీ కళారంగానికి హెచ్ఆర్ కోలాని కోల్పోవడం తీరని లోటు అని తెలిపారు, మిగతా మిమిక్రీ కళాకారులు కూడా వారి యొక్క అనుభవాన్ని గుర్తుచేసుకొని హెచ్ ఆర్ కోలాకి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ కోలా కుటుంబ సభ్యులు, సీనియర్ మిమిక్రీ కళాకారులు మల్లం రమేష్, అశోక్, చంద్రముఖి చంద్రశేఖర్ యువ మిమిక్రీ కళాకారులు భిక్షుయాదవ్,రంజిత్, చిన్నారెడ్డి,సురేష్,వర్ధమాన మిమిక్రీ కళాకారులు ఇతర కళా రంగాల కళాకారులు పాల్గొన్నారు.

# ట్రెయిన్ ట్రస్ట్ శిక్షణా కేంద్ర ప్రారంభం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన యువతీ యువకుల సాధికారత కోసం ట్రెయిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రం, హయత్నగర్ మదర్ డైరీ రోడ్, నయారా పెట్రోల్ పంప్ వెనుక భాగంలో ట్రెయిన్ ట్రస్ట్ ను ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రెయిన్ ట్రస్ట్ సీఈఓ అమిషా ప్రభు స్థానిక హయత్నగర్ డివిజన్ జి హెచ్ యం సి కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి , గడ్డిఅన్నారం డివిజన్ జి హెచ్ యం సి కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి, శిక్షణ తరగతులకు శుభారంభం జరిగింది. కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా విద్యార్థులు, అతిథులకు పూలమొక్కలు అందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వికలాంగులు సామాజికంగా వెనుకబడిన యువతీ యువకులకు ఉపాధి ఆధారిత శిక్షణ ఇవ్వడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఈ విధమైన శిక్షణా కేంద్రాలు విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడంతోపాటు, నూతన ఆశావాదానికి దారితీస్తాయి. ట్రెయిన్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఉంది. సమాజంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫౌండర్ శ్రీనివాస్, నరసింహ, దీక్ష, మరియు ట్రెయిన్ ట్రస్ట్ సిబ్బంది అఖిల్, శిరీష, ఉపేందర్, రాజశేఖర్, పవన్, సుమిత, దీపిక, వినయ్, శిక్షణ పొందుతున్న విద్యార్థులతోపాటు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించిన రాజకీయ శిఖరం..!



**మణుగూరు, విశాలభారతి:**
ఎర్రజెండా ముద్దుబిడ్డగా కమ్యూనిస్టు ఉద్యమ దివీటిగా నిలిచి, నింగికెగసిన, కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది. ఐదు దశాబ్దాల పాటు ఎర్రజెండా నీడలో పయనించిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య విశ్రమించారు. బుధవారం తెల్లవారు జామున సూర్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. పినపాక నియోజకవర్గంలో ప్రజా పోరాటాల సారథిగా, ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలకు, ఉద్యమాలకు ఆయన ఒక చిరునామా. కమ్యూనిస్టు విలువలకూ, త్యాగానికీ, ఆదర్శాలకూ, నిబద్ధతకూ నిలువెత్తు నిదర్శనం. ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. మచ్చలేని మహానాయకుడు. విప్లవోద్యమమే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా ప్రజల కోసమే పరితపించి జనం మదిలో ప్రజా ఉద్యమ ధ్రువతారగా నిలిచి వెలిగారు. 78ఏళ్ళజీవన గమనంలో జనమే తప్ప వ్యక్తిగతం లేని అలుపెరుగని విప్లవ సూరీడాయన, నేటి రాజకీయ చదరంగంలోపదవుల కోసం అనేక రాజకీయ పార్టీలు మారుతూ స్వార్ధ రాజకీయాలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో జీవితాంతం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చనిపోయే వరకూ కమ్యూనిస్టుగా జీవించి కమ్యూనిస్టు యోధుడిగా కామ్రేడ్ అయోధ్య నిలిచారు. తన రాజకీయపయనంలో ఎన్నెన్నో అణిచివేతలు, నిర్బంధాలు గురైనా, గుండె నిబ్బరంతో తాను పట్టుకున్న ఎర్రజెండాను సమున్నతంగా నిలబెట్టిన ధీశాలి. పినపాక నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలిచారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.